జ్యోతి చిన్నకథల పోటీలలో గెలుపొందిన కథ

# చివరకు మిగిలింది

నేనొక స్త్రీని. అధర్మాలకు ఆశయాలకు నిలయమైన పవిత్ర భారత భూమిలో పుట్టిన దురదృష్టవంతు రాలిని.

నా పేరు సుశీల! యవ్వనములోనే భర్తకు దూరమై నా అనే వాళ్ళు లేక పూట గడవటమే దర్భరమైన పరిస్థితిలో మిత్రుడిగా నిలిచాడు శేఖర్.

నా యవ్వనానికి అండగా నిలిచి, తన నీడలో దాచుకునే నాధుడు లేక శత్రువుగా నిల్చింది నా అందము.

జాలి కరుణ హృదయము లేని ఈ సంఘము శేఖర్ చూపే ఆదరణకు రూప కల్పన చేసి కాకుల్లా పొడుచుకు తింటున్నది. అయినా వీటన్నిటిని భరించాలి. ఈ హాలా హలాన్నీ నేను మ్రింగి, నా పిల్లలకు అమృతాన్ని పంచి పెట్టాలి. వారిని ఉన్నత స్థితికి తీసుకురావాలి ఇదే నా ధ్యేయము.

* * *

శేఖర్ వచ్చి వెళ్ళి వారము రోజులై

## రచన : సక్కుబాయి

అపకృతి పలికిన నా జీవితములో కృతియై నిలిచారు ఇద్దరు పిల్లలు.

వాళిద్దరు నా ఆశా జ్యోతులు. వారికై జీవించాలి. కాని యేవో డిగ్రీలున్న వాళ్ళకే ఉద్యోగాలు కరువయ్యాయి. స్కూలు ఫైనల్ ప్యాసైన నాకు ఉద్యోగ మెవ రిస్తారు.

ఎక్కడైనా పనిమనిషిగా చేరుదా మంటే నా అందమొక పెద్ద డిస్ క్వాలిఫి కేషన్

నది. ఇంట్లో బియ్యము నిండుకున్నవి. చేతిలో చిల్లిగవ్వ కూడా లేదు.

మిగిలిన చారెడు నూకలతో గంజిచేసి యిచ్చాను పిల్లలకు. రాత్రికి వాళ్ళకు పంపు నీళ్ళే శరణ్యము "ఆకలి, ఆకలి" అంటూ యేడ్చే పసి వాళ్ళకు పట్టెడు మెతుకులు పెట్టలేని నిర్భాగ్యురాలిని.యేమి తోచని పరిస్థితిలో గుమ్మములో నిల్చున్నాను.

"నా కొరకే నిల్చునావా?" అంటూ

వెకిలిగా నవ్వుతూ వచ్చాడు ఎదురింటి రామారావ్. నిస్సహాయురాలిని. గ్రుడ్లనీరు గ్రక్కు కుంటూ లోపలికి వచ్చాను.'!

మహా ప్రతివతలా నటిస్తున్నావ్. ఆ గుమస్తా శేఖర్ గాడికంటే తీసిపోయానా' అంటూ లోపలికి వచ్చి నా చేతిని పట్టు కున్నాడు. అప్పుడే వచ్చిన శేఖర్ వాడిని మెత్తగా తన్ని బయటికి గెంటాడు. వాడు పచ్చి బూతులు తిడ్తూవెళ్ళాడు.

భూమి బ్రద్దలై అందులోకి వెళ్ళిన బావుండునని పించింది. తల నేల కేసి కొట్టుకుని యేడుస్తున్నాను.

"యేడుస్తున్నావా సుశీలా?" ప్రశ్నిం చాడు శేఖర్ నెమ్మదిగా.

నేను చేయ గల్గిం దొకటే శేఖర్. నా మూలంగా నీవు కూడ అవమానాల పాలౌతున్నావు" అన్నాను నేను.

"సుశీల మనమెంత పవిత్రంగా వున్నా లోకము నమ్మటము లేదు. వాళ్ళనే మాటనే మన మెందుకు నిజము చేయ కూడదు?" అన్నాడు శేఖర్ ఆవేశంగా.

ఆమాట వింటూనే నా తలపైన పోటు పడినట్టయినది.

"శేఖర్! కాని సమయములో త్రాడు కూడా పామై కరుస్తుందంటే ఇదేకాబోలు నీ వెంతో సంస్కార వంతుడివి అనుకు న్నాను. సహృదయముతో నాకు సహా యము చేస్తున్నావను కున్నాను. బ్రతుకు చెడిన ఓ సోదరిని ఆదుకుంటున్న సోద రుడ వనుకున్నాను. కాని, నీ మనస్సులో ఈ లాటి నీచమైన భావములున్న వని అనుకోలేదు" అన్నాను.


రామారావు మాటల కంటే ఎక్కు వగా వేదిస్తున్నవి శేఖర్ మాటలు.

"నన్ను అపార్థం చేసుకుంటున్నావు సుశీలా!" అన్నాడు శేఖర్.

"నే నెవరిని అపార్థము చేసుకోవటము లేద. శేఖర్! ఇదంతా నా దురదృష్టము ఒక్క విషయము చెప్తాను శేఖర్. నాకు జీవించాలనే ఆశ యే కోశానా లేదు. యే నాడైతే నా భర్తకు దూరమయ్యానో ఆ రోజు ఈ జీవితాన్ని త్యజించ వల సింది. కాని యే పాప మెరుగని ఈ పసి వాళ్ళకై బ్రతుకుతున్నాను. నా రక్తము లోని ప్రతి అణువునా నా భర్తనే ధ్యాని స్తుంది ప్రేమిస్తుంది శేఖర్. నా భర్తకు తప్ప ఇంకెవ్వరికి లేదు స్థానము. నా హృదయములో"' అన్నాను.

"శాంతించు సుశీలా! నీవను కున్నంత నీచుడిని కాదు. ఇక్కడ దృశ్యములు చూచిన నేను, అప్రయత్నంగ ఆ మాట అన్నాను. అంతేకాని నీ విషయములో నాకేలాటి చెడు ఉదేశ్యము లేదు సుశీలా, నా మాట నమ్ము" అన్నాడు. శేఖర్ ప్రాదేయ పడుతున్నట్లు.

"నీవు ఎవరినైనా పెళ్లి చేసుకో




మరీ అంత భయపడితే ఎలా పిల్లాడెవడో జాటు. పేలుస్తున్నాడంతే

కూడదు శేఖర్. అప్పుడు ఈ నిందలు తప్పుతాయేమో'' అన్నాను నేను.

''అదంతా భ్రమ సుశీలా! ఇప్పుడు మనిద్దరము బాధ పడ్తున్నాము. నా పెళ్ళాయాక ముగ్గురు మౌతాము వేదన అనుభవించుటకు. ఆమెకూడ మనల్ని అపార్థము చేసుకుంటుంది.

''సుశీలా! ఇదంతా ఋణాను బంధము. పూర్వ జన్మలో మన కున్న అనుబంధమేమిటో. అందుకే నేను మీ క్షేమముకై తహ తహ లాడుతున్నాను. ఇక్కడి నుంచి మన మెక్కడకైనా వెళ్లి పోదాము నిన్ను నా చెల్లెలిగా చూచుకుంటాను. ఇద్దరు పసి వాళ్ళను పెంచి పెద్ద చేశానవే తృప్తియైనా మిగులు తుంది'' అన్నాడు.

నా మూలంగా శేఖర్ అవివాహితుడిగా

వుంటము ఇష్టము లేకపోయింది. ఎన్నో విధాల చెప్పి చూశాను. లాభములేక పోయింది. శేఖర్ మద్రాసుకు ట్రాన్సు ఫరు చేయించుకుని మమ్మల్ని తీసుకుని వెళ్ళాడు

* * *

కాల చక్రములో ఇరువై క్యాలెండర్లు చిరిగినవి. పిల్లలు పెద్ద వాళ్లు అయ్యారు. పెద్దవాడు డాక్టరయ్యాడు చిన్నవాడు ఎం.ఎస్.సి. చదువుతున్నాడు. వాళ్ళను చూచి శేఖరన్నయ్య ఉప్పొంగి పోతు న్నాడు, కాని వీళ్ళకై తన జీవితాన్ని మోటబార గొట్టుకున్నాడు.

పెద్ద వాడు ఓ అమ్మాయిని ప్రేమించా డట ఆ అమ్మాయి తల్లి దండ్రులు వీడి పుట్టు పూర్వోత్తరాలు తిరిగేసి నేను శేఖర ముతో లేచి పోయానని. నేను పతిత నని ముద్ర వేసి వాళ్ళమ్మాయిని మా వాడికి ఇవ్వనని చెప్పారట.

తన ప్రియురాలికి దూరమైన కొడుకు నా శీలాన్ని శంకించాడు నా దుస్థితిని వివరించాను.

"వాడిని మా మామయ్య అని చెప్పి నీ కోరికలని తీర్చుకున్నావు నువ్వు తల్లివి కాదు. నీ కడుపున పుట్టినందులకు సిగ్గుపడుతున్నా అన్నాడు'' పెద్ద వాడు.

''మమ్మల్ని పోషించటమే దుర్భరమై నప్పుడు అప్పుడే చంపి వేయవలసినది. నీ సుఖానికై మమ్మల్ని అడ్డు పెట్టుకుని ఈ నాటకమాడావు'' అన్నాడు చిన్న కొడుకు.

వీళ్ళ భవిష్యత్తుకై నేను శేఖరన్నయ్యా పడరాని పాట్లు పడ్డాము.

చివరకు మిగిలిందేమిటి? అవమానము. అపనింద.

కన్న కొడుకులు కృతజ్ఞత చూప కుండా కళంకాన్ని అంటగట్టారు. ఈ అవ మానాన్ని భరించలేక పాలలో విషము కలిపి వారిద్దరిని చంపివేశాను మైలార్డు.

నా లాంటి అభాగ్య సోదరులెంత మంది వున్నారో. నా జీవిత చరిత్ర చెప్పు కొనుటకే నేను విషము పుచ్చుకో లేదు. మైలార్డ్! మీరు యే శిక్ష విధించిన సంతో షంగా స్వీకరిస్తాను. కాని, నాదొక విన్న పము. ఈ మనుష్యులను మార్చండి. సాటి జీవి కష్టములను అర్థము చేసుకొను టకు ప్రయత్నించ మనండి' నా లాటి నిర్భాగ్యులకై దయ చూపిన వాళ్లపై రాళ్లు రువ్వనివ్వకండి. వాళ్ళను వేట కుక్కలను తరిమినట్లు తరుమనివ్వకండి. కన్న కొడుకులకు విషము పెట్టి చంపే దౌర్భాగ్యపు పరిస్థితులను కల్గించకండి.

మైలార్డు! నాకు ఉరిశిక్ష విధించండి సంతోషంగా స్వీకరిస్తాను.